క్లుప్తంగా

విద్యార్థుల అభివృద్ధికి కృషి

మదనపల్లె సిటీ: మెగా డీఎస్సీ–2025 ద్వారా ఎంపికైన టీచర్లు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని మదనపల్లె డీవైఈఓ లోకేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక వలసపల్లె వద్ద గ్రీన్ వ్యాలీ స్కూల్‌లో మెగా డీఎస్సీకి ఎంపికైన టీచర్లకు నిర్వహించిన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. డీవైఈఓ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని, పోటీ ప్రపంచంలో ముందు క్షేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కరుణాకర్, ఎంఈఓలు రెడ్డిశేఖర్, హెచ్‌ఎంలు చంద్రకళ, శ్రీనివాసులు, మహమ్మద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయాలి

మదనపల్లె: స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఏళ్ల వయసును కారణంగా చూపి తొలగించిన మహిళా పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివ కోరారు. వైద్య కళాశాలకు వచ్చిన డీసీహెచ్‌ఎస్ ఆంజనేయులును కలిసిన నాయకులు ఆయనతో సమస్యను విన్నవించారు. జీవో నంబర్ 138 కారణంగా విధులనుంచి తొలగింపునకు గురైన వారికి నిబంధనలు సడలించి మళ్లీ పనులు కల్పించాలని కోరారు. ఆయన స్పందిస్తూ కార్మికులను ఎందుకు తొలగించారో కాంట్రాక్టు ఏజెన్సీ నోటీసు ఇవ్వాలని సూచించారు. దీనిపై న్యాయం జరగకపోతే లేబర్ కోర్టును ఆశ్రయిస్తామని, ఐదు నెలల వేతనాలను చెల్లించాలని కోరారు.

స్కూల్ గేమ్స్ పోటీలు



హైజంప్ చేస్తున్న క్రీడాకారిణి

మదనపల్లె సిటీ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి అండర్ 14,17 బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం పోటాపోటీగా జరిగాయి. రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్, త్రోబాల్, షాట్‌పుట్ పోటీల్లో విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజ తెలిపారు. కార్యక్రమంలో భద్రయ్య, శివశంకర్, దేవకమ్మ, అన్సర్, సుధాకర్, బాలాజీ, నరేష్, వరలక్ష్మి, భారతి, లత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కలికిరి: కలికిరి పట్టణ పరిధిలోని 220కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలికిరి, కలకడ మండలాలు, ఎర్రకోటపల్లి పరిధిలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కలికిరి ట్రాన్స్‌కో ఏడీఈ ఎం.శివయ్య తెలిపారు.

జీఎస్టీపై అవగాహన

నిమ్మనపల్లె: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో ఇటీవల చేసిన శ్లాబుల మార్పులపై ఎంపీడీఓ రమేష్‌బాబు ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. శుక్రవారం నిమ్మనపల్లెలో షాపుల వద్దకు వెళ్లి జీఎస్టీ తగ్గింపు ధరలను అమలుచేయాలని ఆదేశించారు. సూపర్ జీఎస్టీ 2.0లో తగ్గింపు కారణంగా వైద్యపరికరాలు, మందులు, వ్యవసాయపరికరాలు, విద్యా సామగ్రి తగ్గింపు ధరల్లో లభ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి, నవీన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

పీలేరురూరల్: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి టి.విద్యాసాగర్ అన్నారు. స్థానిక చిత్తూరు రోడ్డులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మలేరియా, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధిపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యా సాగర్ మాట్లాడుతూ దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ బేబీకరుణ, కృష్ణప్రమీల, పిసి.రెడ్డెప్ప, శివప్రసాద్, మనోహర్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

బి.కొత్తకోట: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో స్థానిక రాఘవన్ పాఠశాల విద్యార్థి రెడ్డిప్రియ ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. పాఠశాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్‌ఎస్‌ఎస్ కారణం

మదనపల్లె రూరల్: హర్యానాలో సీనియర్ ఐపీఎస్ అధికారి వై.పురాన్‌కుమార్ ఆత్మహత్యకు ఆర్‌ఎస్‌ఎస్ భావజాలమే కారణమని విడుదలై చిరుతైగల్ కట్చి(వీసీకే) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. కులపరమైన వేధింపులు తాళలేక సీనియర్ ఐపీఎస్ అధికారి ఆత్మహత్య చేసుకున్నారంటే, దేశంలో కిందిస్థాయిలో పని చేసే ఎస్సీ, ఎస్టీ అధికారులు, సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రధాని మోదీ పాలనలో అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండాపోయిందన్నారు. ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సదరం పరీక్షలు

మదనపల్లె రూరల్: దివ్యాంగ పెన్షన్ అర్హత నిర్ధారణకు సదరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీసీహెచ్‌ఎస్ ఆంజనేయులు అన్నారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో సదరం విభాగాన్ని ఆయన పరిశీలించారు. వారు మాట్లాడుతూ రోజూ ఆర్థో 30, మానసిక విభాగం 20, కంటి విభాగం 20, ఈఎన్‌టీ 30...చొప్పున 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి(వాల్మీకిపురం): రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం తప్పదని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హెచ్చరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ పోస్టర్లను వాల్మీకిపురంలో మాజీ ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చి, ఏడు కళాశాలలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన కళాశాలల నిర్మాణాలు దాదాపు 50శాతం పూర్తిచేసుకున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం వాటిని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నవంబరు నెల 22వ తేదీ వరకూ గ్రామ, మండల స్థాయిలలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులిశివకుమార్ రెడ్డి, హబీబ్‌బాషా, అబ్దుల్ కలీం, రామక్రిష్టారెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, సత్య, అబీద్, శ్రీనివాసులు, నాగరాజ, గాంధీపేట రఘు, నరసింహారెడ్డి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ తగదు

– సమన్వయకర్త నిసార్ అహ్మద్

మదనపల్లె: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేస్తామని మదనపల్లె



వాల్మీకిపురంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, యువత, రాజకీయ పార్టీలు సంతకాల సేకరణలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వైద్య కళాశాలల పీపీపీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించి కూటమి ప్రభుత్వ చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలుంటే, జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి పనులు ప్రారంభించారన్నారు. నియోజకవర్గ పరిశీలకులు అనూషా రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గుండ్లూరి షమీమ్ అస్లాం మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పూర్తయిన పెద్ద కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు. ప్రజలు మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రులకు పోవాల్సిన దుస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకుని, పీపీపీ విధానానికి స్వస్తి పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

కురబలకోట: మెడికల్ కాలేజీల పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని జడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ ఎం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నిసార్, అనుషారెడ్డి, షమీం అస్లాం, తదితరులు



కురబలకోట: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జి.భూదేవి, వైఎస్ ఎంపీపీ ఎన్‌వీ.రమణారెడ్డి, కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. కురబలకోటలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యులై కూటమి ప్రభుత్వ కళ్లు తెరిపించాలన్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానంతో పేద, మధ్య తరగతివారికి వైద్య సేవలు గగనంగా మారుతాయన్నారు. ఉచిత వైద్య సేవలు లభించాలంటే ఈ పీపీపీ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. మనిషికి కూడు, గూడు, గుడ్డ, నీళ్లు, ఆహారం, విద్య ఎంత అవసరమో వైద్యం అంతే అవసరం అన్నారు. ఎంపీటీసీ ముదివేటి ఆనంద రెడ్డి, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు ఎర్రబల్లి ఈశ్వర్, సర్పంచ్ నాగరత్న, రమేష్‌రెడ్డి, సరస్వతి, సుబ్బారెడ్డి, యాసానుల్లా, త్రివేణి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ ప్రయోజనాలు ప్రజలందరికీ చేరాలి

సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

మదనపల్లె రూరల్: జీఎస్టీ 2.0 ప్రయోజనాలు ప్రజలకు చేర్చాలని సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి అన్నారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో కడప డివిజన్, మదనపల్లె సర్కిల్, వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్స్, డిజిటల్స్ ఉపకరణాల ఎగ్జిబిషన్ నిర్వహించారు. పట్టణానికి చెందిన దేవతా డిజిటల్స్, రిలయన్స్ డిజిటల్స్, క్రోమా, సత్య ఏజెన్సీస్, బాలాజీ ఎలక్ట్రికల్స్...స్టాల్స్ ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథి చల్లా కల్యాణి మాట్లాడుతూ స్టాల్స్ మేనేజర్స్‌తో జీఎస్టీ 2.0 సంస్కరణలతో వారి ఉత్పత్తుల ధరల్లో మార్పు, తగ్గుదలపై వివరించారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలని సూచించారు. స్టాల్స్ నిర్వాహకులు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి

ఎయిర్ కండిషనర్స్, రిఫ్రిజిరేటర్స్, ఎల్‌ఈడీ టీవీలు, వాషింగ్‌మెషిన్స్, డిష్ వాషర్స్ గణనీయంగా పెరిగాయన్నారు. వినియోగదారులు జీఎస్టీ ప్రయోజనాలపై అడిగి మరీ కొనుగోలు చేస్తున్నారన్నారు. మదనపల్లె స్టేట్ ట్యాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ టి.చిరంజీవి మాట్లాడుతూ...జీఎస్టీ శ్లాబల సవరణలతో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడటంతోపాటు నిత్యావసర ధరలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆలోచన, ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, జీఎస్టీ ఎం.శివప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అక్కదేవతల ఊరేగింపు

గుర్రంకొండ: మండలంలోని ఎగువ అమిలేపల్లెలో వెలిసిన అక్క దేవతల ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులు మేళతాళాల మధ్య ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. దాతలు ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త జీవన్‌కుమార్, రాజుస్వామి పాల్గొన్నారు. గుర్రంకొండ కోటలోని పురాతన ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీశైలం ఆలయ అభివృద్ధి బోర్డు చైర్మెన్ పోతుగుంట రమేష్ నాయుడు పేర్కొన్నారు. అక్కదేవతల ఆలయాన్ని శుక్రవారం ఆయన దర్శించుకొన్నారు. ఆయన మాట్లాడుతూ కోటను పరిశీలించిన ఆయన విఘ్నేశ్వరాంజనేయస్వామి, లక్ష్మీనర



అక్కదేవతల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

సింహస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పురావస్తు శాఖ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి శ్రీకాంత్‌నాయుడు, రామాంజులు, శేషాద్రి నాయుడు, చింతిర్ల కిషోర్, అమరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికే పార్టీలో పదవులు దక్కుతాయి

కలకడ : ప్రజలతో మమేకమై కార్యకర్తల కోసం కష్టపడే వారికే వైఎస్సార్‌సీపీ పదవుల్లో ప్రాధాన్యం ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి జిల్లా రాజగోపాల్‌రెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ 16 నెలల్లో ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందలేదనే విషయం ఇంటింటికీ వెళ్లి తెలియజేయాల్సి ఉందన్నారు. ఉత్తమ విద్య, నాణ్యమైన వైద్యం అందించగలిగిన నాయకుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో త్వరలో రచ్చబండ కార్యక్రమం జరు



విలేకరులతో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ నాయుడు, కె.శ్రీనివాసులురెడ్డి, కె.లక్ష్మిరెడ్డి, కెఎస్.మస్తాన్ అహమ్మద్, రవికుమార్, మోహన్‌రాజనాయుడు, మధుసూదన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రామాంజులు, కుమార్‌రెడ్డి, జాఫర్ పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతోనే ప్రగతి సాధ్యం

కురబలకోట: ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని కురబలకోట ఎంపీపీ ఎంజీ భూదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల మీట్ నిర్వహించారు. ఎంపీపీ భూదేవి, జడ్పీటీసీ సభ్యుడు బైసాని జ్యోతిలు మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీ స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులపై శాఖల వారీగా వారు చర్చించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి సాకారం కావాలంటే బాధ్యతతో పనిచేయాలని, వివిధ ప్రజా సమ



మండల మీట్‌లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

స్యలపై అధికార యంత్రాంగం సత్వరమే స్పందించాలని సూచించారు. ఎంపీడీఓ గంగయ్య, వైస్ ఎంపీపీ ఎన్‌వీఆర్, ఎంపీటీసీ ఎం. ఆనందరెడ్డి, యాసాసుల్లా, సుజాత, నాగరత్నపాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి

పీలేరురూరల్: ఆడపిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రొఖయాబేగం అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పోషణ మా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ




మాట్లాడుతున్న డాక్టర్ షేక్ రొఖయా బేగం

సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ, పోషకాహార సమతుల్యత, బాల్యవివాహాల నియంత్రణ కార్యక్రమాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆడపిల్లల బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలని, బాల సంజీవనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన స్టాల్స్, వంటకాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రాజమ్మ, సీఐ యుగంధర్, డీటీ.ప్రసాద్, కొండయ్య, చిన్నప్ప, ప్రభావతి, ప్రశాంతకుమారి, స్వరూప, స్వర్ణలత, ఉమ, అక్కయమ్మ, అన్నపూర్ణ, శాంత, యశోద, శంకరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్లిన అధికారికి శిక్షణ బాధ్యత

మదనపల్లె రూరల్: విధి నిర్వహణలో అధికారుల అలసత్వం, నిర్లక్ష్యానికి నిదర్శనంగా మదనపల్లె ఎంపీడీఓ కార్యాలయం నిలుస్తోంది. వన్‌సోర్స్ రెవెన్యూ అంశంపై, గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు.. సోమ, మంగళ వారాల్లో రెండురోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ప్రస్తుతం బి.కొత్తకోట ఎంపీడీఓగా పనిచేస్తున్న ఎస్.అబ్దుల్ షుకుర్‌ను టీఓటీగా నియమిస్తూ షెడ్యూల్ విడుదల చేశారు. వాస్తవానికి సెప్టెంబర్ 24న మదనపల్లె డిప్యూటీ ఎంపీడీఓగా పనిచేస్తున్న అబ్దుల్ షుకుర్ పదోన్నతుల్లో భాగంగా బి.కొత్తకోట ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. శిక్షణా కార్యక్రమానికి సంబంధించి హాజరుకావాల్సిందిగా సర్పంచులకు వాట్సప్‌లో గతంలో వాయిదా పడిన సర్క్యులర్‌ను పంపారు. దీంతో సర్పంచ్‌లు శిక్షణా కార్యక్రమం ఎప్పుడో ఉంటుందో తెలియక తికమక పడాల్సిన పరిస్థితి తలెత్తింది. పైపెచ్చు మండల పరిషత్ కార్యాలయంలో ఎం



ఎంపీడీఓను టీఓటీగా నియమిస్తూ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు

పీడీఓ వ్యవహారశైలి అభ్యంతరకరంగా ఉందని, పంచాయతీ మహిళా కార్యదర్శులను ఏకవచనంతో మాట్లాడటమే కాకుండా బూతులు తిడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయ బాధ్యతలు సక్రమంగా నిర్వహించకపోగా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓపై, సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు డీపీఓకు ఫిర్యాదుచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి

మదనపల్లె రూరల్: ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే మానసిక ఒత్తిడిని ప్రతి ఒక్కరూ తగ్గించుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మానసిక వైద్యురాలు డాక్టర్.రాధిక అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ఆస్పత్రిలో శుక్రారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మానసిక ఒత్తిడి పెరిగితే అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. డాక్టర్లు ప్రశాంతి, స్పందన, మంజు పాల్గొన్నారు.

నకిలీ పట్టాలు కొనవద్దు

మదనపల్లె రూరల్: మండలంలోని కోళ్లబైలు, బీకే.పల్లె, బసినికొండ, పొన్నూటిపాలెం, వెంకప్పకోట, కొండామర్రిపల్లె ప్రాంతాల్లోని ప్రజలు, నకిలీ పట్టాలు కొనుగోలు చేసి మోసపోవద్దని తహసీల్దారు కిషోర్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో మీడియాతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాల్లోని హౌసింగ్ కాలనీల్లో గుట్టలను చదునుచేసి కొందరు దళారులు అమాయక ప్రజలను మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఫేక్ పట్టాలను విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారన్నారు. అలాంటి పట్టాలు కొనుగోలు చేసిన వ్యక్తులు, అమ్మిన దళారులను బైండోవర్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఆలీ జన్మదినం

కలికిరి(వాల్మీకిపురం): ప్రముఖ హాస్య నటుడు ఆలీ జన్మదినాన్ని పురస్కరించుకుని వాల్మీకిపురంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మైనార్టీ నాయకులు, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా, అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కేకు కట్ చేసి పంచిపెట్టారు.

ఎస్‌ఐగా శ్రావణి

కురబలకోట: ముదివేడు పోలీస్ స్టేషన్ ప్రొబెషన్ ఎస్‌ఐగా పి.శ్రావణి శుక్రవారం నియమితులయ్యారు. 2024 బ్యాచ్ ఎస్‌ఐగా సెలక్ట్ అయ్యారు. మదనపల్లె రూరల్ స్టేషన్‌లో మూడు నెలల పాటు విధులు నిర్వర్తించారు. ఇప్పుడు ఎస్‌ఐగా నియమించారు.

మెడికల్ షాపుల్లో అమలుకాని జీఎస్టీ ఫలాలు

మదనపల్లె రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు పట్టణంలోని వ్యాపార సంస్థలు, మెడికల్ షాపుల్లో ప్రజలకు అందడం లేదని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్‌కుమార్ అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌ను శుక్రవారం ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్న సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ ఫలాలు క్షేత్రస్థాయిలో అందలేదన్నారు. మెడికల్ షాపులు, వ్యాపారసంస్థల్లో పాతరేట్ల ప్రకారమే వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారన్నారు. వస్తువుల ధరలు, శ్లాబులను సూచించే డి బోర్డులు ఏర్పాటుచేయలేదని ఆయన పేర్కొన్నారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే వ్యాపార సంస్థలు, మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి కొత్త జీఎస్టీ ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. జిలానీ, శశికుమార్, ఆది, లోకేష్, శంకరనాయక్, కర్ణ, బ్రహ్మ పాల్గొన్నారు.

సభ్యులు ప్రస్తావించే సమస్యలు పరిష్కరించండి

గుర్రంకొండ: మండలమీట్‌లో తాము ప్రస్తావించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం మండల మీట్ నిర్వహించారు. పలువురు సభ్యులు తమ సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి డిమాండ్ చేశారు.

- గత మండల మీట్‌లో మండలంలోని కంద్రిగ ప్రాథమికోన్నత పాఠశాల, మసీదు ఎదురుగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని ప్రస్తావించినా పట్టించుకోలేదని సర్పంచ్ రనాఖ్‌బాషా ఆరోపించారు.
- గుర్రంకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రాత్రిళ్లు అత్యవసర వైద్య సేవలు అందడం లేదని, ఇటీవల ఓ మహిళ అస్వస్థతకు గురైన తమ పిల్లల్ని తీసుకెళితే ప్రైవేట్ ఆస్పత్రులకు తీసుకెళ్లమని చెప్పడం సబబు కాదని ఎంపీటీసీ సభ్యులు ఖాదిర్ ప్రశ్నించారు.
- గుర్రంకొండ పంచాయతీ పరిధిలోని దౌలత్‌ఖాన్‌పల్లె, తలారివాండ్లపల్లె గ్రామాల్లోని డ్వాక్రా సంఘాలకు ఆరు నెలలుగా బ్యాంకు రుణాలు మంజూరు కాలేదని, సంఘమిత్ర పోస్టు ఖాళీగా ఉండడంతో సమస్యలు ఎక్కువవుతున్నాయని సభ్యులు ప్రస్తావించారు. • పీఎం సూర్యఘర్ పథకం కింద యూనిట్లను 50 శాతం రాయితీతో అందిస్తున్నామని, మండలం



మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ

లోని చెర్లోపల్లె విద్యుత్ సబ్ స్టేషన్‌లో లోడ్ ఎక్కువగా ఉన్నందున టి.పసలవాండ్లపల్లెలో కొత్తగా ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైందని ఇన్‌ఛార్జ్ ఏఈ మౌసీన్ తెలిపారు. • ఉపాధిహామి పథకం కింద పూర్తి రాయితీతో పాడిరైతులకు గడ్డి పెంపకం యూనిట్లు మంజూరయ్యాయని ఒక్కో రైతుకు పదిసెంట్ల నుంచి 50సెంట్ల వరకు పొలంలో గడ్డి పెంపకం చేపట్టవచ్చని ఏపీవో జయరామిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పరమేశ్వరెడ్డి, తహసీల్దార్ ప్రసన్నలక్ష్మి, మూర్తిరావ్, మస్తాన్‌రెడ్డి, రనాఖ్‌భాషా, రాజగోపాల్, సరస్వతి, గంగులమ్మ, అధికారులు పాల్గొన్నారు.